రికార్డ్ స్థాయికి వాణిజ్యలోటు

- అక్టోబర్‌లో 31.46 బిలియన్లకు చేరిక
- ఎగిసిన దిగుమతులు

న్యూఢిల్లీ : భారత ఎగుమతుల కంటే దిగుమతులు ఎక్కువగా ఉండటంతో వాణిజ్య లోటు రికార్డ్ స్థాయిలో ఎగిసిపడింది. ప్రస్తుత ఏడాది అక్టోబర్‌లో 65.03 బిలియన్ డాలర్ల వాణిజ్య దిగుమతులు చోటు చేసుకున్నాయి. ఇదే సమయంలో సరుకుల ఎగుమతులు 33.57 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయని కేంద్ర వాణిజ్య శాఖ గణంకాలు వెల్లడించాయి. దిగుమతులు అధికంగా ఉండటం, ఎగుమతులు తక్కువగా ఉండటంతో రికార్డ్ స్థాయిలో 31.46 బిలియన్ డాలర్ల వాణిజ్య లోటు చోటు చేసుకుంది. ఇది ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడి పెంచడంతో పాటు అనేక ఉత్పత్తుల ధరలు పెరగడానికి ఆజ్యం పోసే ప్రమాదం ఉంది. గడిచిన నెలలో 20.50 బిలియన్ డాలర్ల వాణిజ్య లోటు చోటు చేసుకోవచ్చని రాయిటర్స్ పోల్‌లో నిపుణులు అంచనా వేయగా ..ఇది అమాంతం పెరగడం గమనార్హం. 2022 ఇదే అక్టోబర్‌లో 26.31 బిలియన్ డాలర్ల వాణిజ్య లోటు చోటు చేసుకుంది. అదే సమయంలో 57.91 బిలియన్ల దిగుమతులు, 31.60 బిలియన్ల ఎగుమతులు జరిగాయి. 2023 సెప్టెంబర్‌లో 34.47 బిలియన్ల ఎగుమతులు, 53.84 బిలియన్ల దిగుమతులు నమోదయ్యాయి. ముఖ్యంగా పశ్చిమ దేశాల అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థల్లో ప్రపంచ వృద్ధి మందగించడం వల్ల భారత ఎగుమతులు ప్రభావితమయ్యాయి. ఈ దేశాలు కూడా ద్రవ్యోల్బణం కారణంగా వడ్డీ రేట్లను కఠినతరం చేయడాన్ని చూస్తున్నాయి. ఇది వ్యాపారం, వాణిజ్యంలో మంద గమనానికి దారి తీస్తుంది.

"గడిచిన అక్టోబర్‌లో వార్షిక ప్రాతిపదికన బంగారం దిగుమతులు 95 శాతం పెరిగాయి, ఇది వాణిజ్య లోటును పెంచడానికి దారితీసింది. నవంబర్‌లో దీపావళి పండుగ కారణంగా అక్టోబర్‌లో బంగారం దిగుమతులు భారీగా పెరిగాయి. గత ఏడాది అక్టోబర్‌లో దీపావళి జరుపుకున్నాము. 2023లో బంగారం దిగుమతులు భారీగా పెరిగాయి." అని వాణిజ్య శాఖ కార్యదర్శి సునీల్ బర్త్వాల్ విలేకరులతో పేర్కొన్నారు.

"వాణిజ్య లోటు పెరగడంతో రూపాయిపై ఒత్తిడి పెరుగుతుంది. గత రెండేళ్లుగా తగ్గుతున్న మూలధన ప్రవాహాలు, అధిక వడ్డీ రేట్ల కారణంగా రూపాయి విలువ పుంజు కోవడానికి కూడా సమయం పట్టవచ్చు. వాణిజ్య లోటును పెంచుతూ ఉంటే, రుణాలు తీసుకునే నిబంధనలు కఠినంగా మారతాయి. దీంతో మన తయారీ రంగాలను మనం ఎలా నిర్వహిస్తాం. ప్రస్తుతం అధిక ఎగుమతులకు డిమాండ్‌ను కనుగొనలేని ఉత్పాదక రంగాల అసమర్థత ఆందోళనకరం. ఎగుమతులను మెరుగుపరచడానికి కొత్త మార్గాలను కనుగొనవలసి ఉంటుంది." అని జెఎన్‌యు ప్రొఫెసర్ బిశ్వజిత్ ధర్ పేర్కొన్నారు. ప్రపంచ దేశాల ఉత్పత్తులతో పోటీ పడలేకపోవడం, గ్లోబల్ డిమాండ్ లోనూ స్తబ్దత నేపథ్యంలో భారత ఎగుమతులు తగ్గిపోతున్నాయని పరిశ్రమ నిపుణులు పేర్కొంటున్నారు.

ఒఎన్‌జిసి లక్ష కోట్ల పెట్టుబడులు

రెండు పెట్రో కెమికల్ ప్లాంట్ల ఏర్పాటు

న్యూఢిల్లీ : దిగ్గజ చమురు రంగ కంపెనీ ఒఎన్‌జిసి రెండు పెట్రో కెమికల్ ప్లాంట్లను నెలకొల్పనున్నట్లు పేర్కొంది. ఇవి ముడి చమురు నుంచి ప్రత్యక్షంగా అధిక విలువ కలిగిన రసాయనాల ఉత్పత్తులు తయారు కానున్నాయని ఆయిల్ అండ్ న్యాచురల్ గ్యాస్ కార్పొరేషన్ (ఓఎన్‌జీసీ) డైరెక్టర్ (ఫైనాన్స్) పొమిల జాస్పల్ తెలిపారు. ఈ ఆయిల్ టు కెమికల్ (ఓ2సీ) ప్లాంట్లలో పెట్రోల్, డీజిల్, జెట్ ఫ్యూయల్ ఉత్పత్తి కానుందన్నారు. అదే విధంగా డిటర్జెంట్లు, పాలిస్టర్, నైలాన్, అక్రిలిక్ తదితర ఉత్పత్తులకు కావాల్సిన రసాయనాలు ప్రాసెస్ కానున్నాయని ఆమె తెలిపారు. అయితే ఈ యూనిట్‌లను ఎక్కడ నెలకొల్పేది ఆమె వెల్లడించారు.

TRANSGENE BIOTEK LIMITED
Regd. Off: 69 & 70 IDA Bollaram, Sangareddy District 502 325, Telangana State

30.09.2023తో ముగిసిన మరియు అర్ధ సంవత్సరానికి ఆడిట్‌చేయని ఫలితాలు (స్టాండ్‌అలోన్ & కన్సాలిడేటెడ్) నివేదిక
మొత్తం రూ.లక్షల్లో

	వివరాలు	స్టాండ్‌అలోన్			కన్సాలిడేటెడ్		
		ముగిసిన త్రైమాసికం		ముగిసిన అర్ధ సంవత్సరానికి	ముగిసిన త్రైమాసికం		ముగిసిన అర్ధ సంవత్సరానికి
		30-09-23	30-09-22	30-09-23	30-09-23	30-09-22	30-09-23
		ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేసినవి	ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేసినవి
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	8.88	4.38	23.26	8.88	4.38	23.26
2	నికర లాభం/(నష్టం) (పన్ను మరియు మినహాయింపుగల మరియు లేదా/ అసాధారణ ఐటంకు మందు)	(13.26)	(176.96)	(26.41)	(13.26)	(176.96)	(27.14)
3	నికర లాభం/(నష్టం) (పన్నుకు ముందు మినహాయింపుగల మరియు లేదా/ అసాధారణ ఐటంల తరువాత)	(13.26)	(176.96)	(26.41)	(13.26)	(176.96)	(27.14)
4	పన్ను తరువాత నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు లేదా/ అసాధారణ ఐటంల తరువాత)	(13.26)	(176.96)	(26.41)	(13.26)	(176.96)	(27.14)
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (పన్ను తరువాత కంప్రైసింగ్ లాభం/నష్టం మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత))	0.00	0.00	0.00	0.00	0.00	0.00
6	చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (రూ.10/-వాటా ఒక్కింటికి రాబడి)	7577.00	7577.00	7577.00	7577.00	7577.00	7577.00
7	వాటా ఒక్కింటికి రాబడి (రూ10/-చొప్పున) (వార్షికం కానిది)						
	బేసిక్:	(0.02)	(0.23)	(0.03)	(0.02)	(0.23)	(0.04)
	డైల్యూటెడ్:	(0.02)	(0.23)	(0.03)	(0.02)	(0.23)	(0.04)

గమనికలు:
1) పై ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సిఫారసు చేయబడినవి మరియు 14.11.2023న నిర్వహించిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి.
2) సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ &డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజీలతో దాఖలుచేయబడిన త్రైమాసిక &సంవత్సరం నుండి తేదీ ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. పరిమిత సమీక్ష రిపోర్టుతోసహా త్రైమాసిక ఆర్థిక ఫలితాల (స్టాండ్‌అలోన్ మరియు కన్సాలిడేటెడ్) యొక్క పూర్తి వివరాలు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.transgenebiotek.com పై మరియు స్టాక్ ఎక్స్ఛేంజీ వెబ్‌సైట్: www.bseindia.com పై అందుబాటులో ఉంటాయి.
3) కన్సాలిడేటెడ్ ఫలితాలు అనునవి సబ్సిడరీ యొక్క అంకెలతో కలిపి ఉన్నాయి.

బోర్డు తరుపున మరియు కొరకు
సం/-
కె కోటేశ్వర రావు
మేనేజింగ్ డైరెక్టర్, డిఐఎన్: 02287235

ప్రదేశం: హైదరాబాద్
తేది: 14-11-2023

గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్, బెంచ్-2 ఎదుట సిపి ఐబి నెం.28/07/హెచ్‌డిబి/2022 లోని
ఐ.ఎ. నెం.835/2023
_ఐవిఆర్‌సిఎల్ చెంగపల్లి టోల్‌వేస్ లిమిటెడ్ విషయంలో (కార్పొరేట్ ఇన్‌సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రాసెస్ పరిధిలోని కార్పొరేట్ డెటార్)

1. గొర్లె శ్రీ చంద్ర , తండ్రి: పేరు తెలియదు, వయస్సు: మేజర్, వృత్తి: ఇంతకుముందు ఐవిఆర్‌సిఎల్ చెంగపల్లి టోల్‌వేస్ లిమిటెడ్ యొక్క డైరెక్టర్, నివాసం: ఇంటి నెం.14-28, పి& టి కాలనీ, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్-500060, తెలంగాణ.
2) బాలాజీ సేతురామన్, తండ్రి: పేరు తెలియదు, వయస్సు: మేజర్, వృత్తి: ఇంతకుముందు ఐవిఆర్‌సిఎల్ చెంగపల్లి టోల్‌వేస్ లిమిటెడ్ యొక్క డైరెక్టర్, నివాసం: ఫ్లాట్ నెం.303, బ్లాక్ నెం.3, హిల్ రిడ్జ్ స్ప్రింగ్, ఐఎల్‌బి రోడ్డు, గచ్చిబౌలి, హైదరాబాద్-500032, తెలంగాణ.

బహిరంగ ప్రకటన
ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా పైన పేర్కొన్న కేసు **గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్,హైదరాబాద్, బెంచ్-2** ఎదుట **తేది:11-12-2023, ఉ.గం.10-30 నిమిషాలకు** తమరి యొక్క హాజరు నిమిత్తం లిస్ట్ చేయబడింది. దయచేసి తమరు గమనించాల్సిన విషయం ఏమిటంటే ఒకవేళ తమరు పైన పేర్కొన్న తేదీ మరియు సమయంలో గైర్హాజరైన క్రమంలో మీరు లేకున్నప్పటికీ కూడా గౌరవ ట్రిబ్యునల్ విచారణ చేపట్టును.

(గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్, బెంచ్-2 వారి యొక్క ఆదేశాల మేరకు)
పి. మోహిత్ రెడ్డి
(అడ్వొకేట్)

TMT (INDIA) LIMITED
CIN: L99999TG1976PLC002002
Registered Office: A-28, 2nd Floor, Journalist Colony, Road No.70, Jubilee Hills, Hyderabad, TG- 500033 IN Tel:040-23204088, E-mail:cstmtindia@gmail.com
Website: www.tmtindia.in
30 సెప్టెంబర్, 2023తో ముగిసిన అర్ధ సంవత్సరానికి స్టాండ్‌అలోన్ ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల నివేదిక సారాంశం (రూ.లక్షల్లో)

క్ర.సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం 30.09.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన అర్ధ సంవత్సరం 30.09.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన సంవత్సరం 31.03.2023 ఆడిట్‌చేసినవి
1.	ఆపరేషన్‌ల నుండి పూర్తి ఆదాయం (నికర)	0.16	0.22	1.03
2.	మినహాయింపుగల మరియు అసాధారణ ఐటంలు మరియు పన్నుకు ముందు లాభం/(నష్టం)	-6.67	-16.06	-169.39
3.	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు అసాధారణ ఐటంల తరువాత)	-6.67	-16.06	-169.39
4.	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు అసాధారణ ఐటంలంకు తరువాత)	-6.67	-16.06	-169.39
5.	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు పూర్తి సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	1.14	-7.11	-159.79
6.	ఈక్విటీ వాటా మూలధనం	495.38	495.38	495.38
7.	గత సంవత్సరం యొక్క ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రిజర్వులు (రివ్యాల్యువేషన్ రిజర్వులు మినహాయించి)	-1055.74		
8.	వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/- చొప్పున) (కొనసాగుతున్న & నిలిచిపోయిన ఆపరేషన్‌ల కొరకు)			
	1. బేసిక్:	-0.13	-0.32	-3.42
	2. డైల్యూటెడ్:	-0.13	-0.32	-3.42

గమనికలు: సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజీలతో దాఖలుచేయబడిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికి ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. త్రైమాసికం & అర్ధ సంవత్సరానికి ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్లు: www.bseindia.com మరియు కంపెనీ వెబ్‌సైటు:: www.tmtindia.in పై అందుబాటులో ఉంటాయి.

FOR TMT (INDIA) LIMITED
సం/- టిజి వీర ప్రసాద్
మేనేజింగ్ డైరెక్టర్
DIN: 01557951

ప్రదేశం: హైదరాబాద్
తేది: 14-11-2023

FORM NO. 14
[See Regulation 33(2)]
OFFICE OF RECOVERY OFFICER-I/II
DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT-2)
1st Floor,Triveni Complex,Abids,Hyderabad-500001

DEMAND NOTICE

NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX Act 1961.
RC/21 /2022 17-10-2023

INDIAN BANK
Versus
P DAVID And Another

To
(CD 1) P David, S/o Rajaiah H. No. 11/3A, BHEL Township, QT No.10 RC Puram Hyderabad-502 032
(CD 2) P Venugopal Rao, S/o P. Ramaiah, H.No. 4-8-730/10/B, Adarsh Nagar, Bolaram, Secunderabad, Hyderabad, Telanagan-500010

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD(DRT 2) in **OA/61/2020** an amount of **Rs 1067238** (Rupees Ten Lakhs Sixty Seven Thousands Two Hundred Thirty Eight Only) along with pendentellite and future interest g 9.45 % Simple Interest(Yearly) w.e.f. 04/02/2020 till realization and costs of **Rs 74700 (Rupees Seventy Four Thousands Seven Hundred Only)** has become due against you (Jointly and severally/ Fully/Limited).

2. You are hereby directed to pay the above sum within 15days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions 1993 and Rules there under
3.You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4.You are hereby ordered to appear before the undersigned on **28/11/2023 at 10:30 a.m.** for further proceedings.
5.In addition to the sum aforesaid, you will also be liable to pay:
(A) Such interests as is payable for the period commencing immediately after this notice of the certificate / execution proceedings.
(b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and warrants and other processes and all other proceedings taken for recovering the amount due.
Given under my hand and the seal of the Tribunal on this date:**17/10/2023**

RECOVERY OFFICER
Debts Recovery Tribunal, Hyderabad (DRT-2)

సహారా వ్యవస్థాపకుడు సుబ్రతా రాయ్ కన్నుమూత



న్యూఢిల్లీ : సహారా గ్రూపు అధినేత, వ్యవస్థాపకుడు సుబ్రతా రాయ్ (75) మంగళవారం రాత్రి మరణించారు. ముంబయిలోని ఓ ప్రయివేటు హాస్పిటల్‌లో తుదిశ్వాస విడిచారు. బీహార్‌లోని ఆరారియాలో 1948 జూన్ 10న జన్మించిన రాయ్.. గోరఖ్‌పూర్‌లోని ప్రభుత్వ టెక్నికల్ ఇన్‌స్ట్యూట్‌లో మెకానికల్ ఇంజినీరింగ్ చదివారు. 1976లో నష్టాల్లోని ఒక చిన్న చిట్‌ఫండ్ సంస్థను కొనుగోలు చేసి.. అనంతరం సహారా పరివార్‌గా మార్చి వ్యాపారంలోకి వచ్చారు. ఈ తర్వాత ఫైనాన్స్, రియల్ ఎస్టేట్, మీడియా, ఆతిథ్య రంగాల్లోకి ప్రవేశించారు.కాగా.. 2011 సమయంలో రెండు సహారా రియల్ ఎస్టేట్ కంపెనీలు నిబంధనలకు విరుద్ధంగా ప్రజల వద్ద నుంచి వేల కోట్లు సమీకరించాయి. దీనిపై సెబీ విచారణ జరపడం.. కేసు సుప్రీంకోర్టుకు చేరడం.. రాయ్ జైలు కావడంతో సహారా ప్రతిష్ఠ చాలా వరకు మసకబారింది. మదుపర్ల నుంచి సమీకరించిన కోట్ల కొద్దీ నగదును రిఫండ్ చేయాల్సిందిగా సెబీ కోరగా ఆయన విస్మరించారు. ఈ కేసులో సుప్రీంకోర్టు తిహార్ జైలుకు పంపింది. ప్రస్తుతం పెరోల్‌పై బయట ఉన్నారు.

సెబీ వద్ద రూ.25వేల ఫండ్స్..
సుబ్రతా రాయ్ చనిపోయినప్పటికీ ఇన్వెస్టర్లకు ఇవ్వాల్సిన రూ. 25,000 కోట్ల నిధులు తమ వద్ద ఉన్నాయని కాపిటల్ మార్కెట్ రెగ్యూలేటరీ సంస్థ సెబీ వెల్లడించింది. సహారా ఇండియా రియల్ ఎస్టేట్ కార్పొరేషన్, సహారా హౌసింగ్ ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్లు 2011లో నిబంధనలకు విరుద్ధంగా 3 కోట్ల మంది ఇన్వెస్టర్ల నుంచి వేల కోట్లు సమీకరించింది. సుప్రీం ఆదేశాలతో 15 శాతం వడ్డీతో కలిపి దాదాపు రూ.24వేల కోట్ల మొత్తాన్ని మదుపర్లకు చెల్లించాల్సి ఉంది. 2023 మార్చి 31 నాటికి వివిధ జాతీయ బ్యాంకుల్లో దాదాపు రూ.25,163 కోట్ల డిపాజిట్లు ఉన్నాయని సెబీ పేర్కొంది. వీటి చెల్లింపుల కోసం కేంద్రం సెంట్రల్ రిజిస్టర్ ఆఫ్ కోఆపరేటివ్ సొసైటీని ఏర్పాటు చేసింది. గడిచిన ఆగస్ట్ నుంచి తొమ్మిది మాసాల్లో చెల్లింపులు చేయాలని నిర్దేశించుకుంది.

AHLADA ENGINEERS LIMITED
ahlada Engineering a better tomorrow!
(CIN: L24239TG2005PLC047102)
Registered office: Door No: 4 - 56, Sy No: 62 / 1 / A & 67, Tech Mahindra Road, Bahadurpally Village, Dundigal-Gandimysamma Mandal, Hyderabad - 500 043, Telangana.
Email: kodanda.cs@ahlada.com; Website: www.ahlada.com

30.09.2023తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికి స్టాండ్‌అలోన్ ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలు
(పూర్తి మొత్తం రూపాయలు లక్షల్లో షేర్ డేటా మినహా లేదా పేర్కొనపోతే)

క్ర.సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం 30-Sep-23	30-Jun-23	30-Sep-22	ముగిసిన అర్ధ సంవత్సరం 30-Sep-23	30-Sep-22
		ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేయనివి
1.	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	7,187.15	3,827.36	4,334.51	11,014.51	8,102.93
2.	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం)(పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	414.19	218.00	125.44	632.20	227.22
3.	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటెం తరువాత)	414.19	218.00	125.44	632.20	227.22
4.	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటెం తరువాత)	273.83	169.58	82.59	443.41	149.20
5.	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	273.83	169.58	82.59	443.41	149.20
6.	ఈక్విటీ వాటా మూలధనం	1,292.10	1,292.10	1,292.10	1,292.10	1,292.10
7.	వాటా ఒక్కింటికీ రాబడి (రూ.10/- చొప్పున) (కొనసాగుతున్న & నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు)-					
	1. బేసిక్:	2.12	1.31	0.64	3.43	1.15
	2. డైల్యూటెడ్:	2.12	1.31	0.64	3.43	1.15

గమనికలు:
1) కంపెనీ యొక్క ఆర్థిక ఫలితాలు సవరించినట్లు కంపెనీస్ (ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్) రూల్స్, 2015తో చదువబడే కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 133 క్రింద పేర్కొట్లుగా ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్‌తో అనుసరించి సిద్ధం చేయబడినవి.
2) ఈ ఆడిట్‌చేయని ఫలితాలు బోర్డు యొక్క ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 14 నవంబర్, 2023న నిర్వహించిన వారి సమావేశంలో కంపెనీ యొక్క బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి. 30.09.2023తో ముగిసిన త్రైమాసికం& అర్ధ సంవత్సరానికి ఫలితాలు కంపెనీ యొక్క చట్టబద్ధమైన ఆడిటర్లు సమీక్షించారు.
3) కంపెనీ ఒకే ఒక సెగ్మెంట్ అనగా స్టీల్ ప్రొడక్ట్స్ ఆపరేట్ నిర్వహిస్తున్నది మరియు కావున సెగ్మెంట్ సమాచారం వర్తించదు.
4) గత కాలవ్యవధి/ సంవత్సరపు అంకెలు అనునవి ప్రస్తుత కాలవ్యవధి/ సంవత్సరపు వర్గీకరణను నిర్ధారించుటకు అవసరమైనచోట రీ-అరెంజ్ చేయబడినవి.
5) సదరు ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజీ వెబ్‌సైట్: www.nseindia.com పై మరియు కంపెనీ వెబ్‌సైట్‌లో సెక్షన్ "ఇన్వెస్టర్స్" క్రింద www.ahlada.com పై కూడా అందుబాటులో ఉంటాయి.

For Ahlada Engineers Limited
సం/- సిహెచ్. సురేశ్ మోహన్ రెడ్డి
మేనేజింగ్ డైరెక్టర్
DIN: 00090543

ప్రదేశం: హైదరాబాద్
తేది: 14-11-2023

HDFC BANK
We understand your world

రిజిస్టర్డ్ కార్యాలయం: హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ హౌస్, సేనాపతి బాపత్ మార్గ్, లోయర్ పారెల్(వెస్ట్), ముంబయి-400 013 మరియు దీని యొక్క ఒక్క కార్యాలయం : రిటైల్ పోర్ట్‌ఫోలియో మేనేజ్‌మెంట్ ఎట్ హెడ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్, మొదటి అంతస్తు, ఐ-థింక్ టెక్నో క్యాంపస్, కంజుర్‌మార్గ్ (ఈస్ట్), ముంబయి-400 042.

హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ వద్ద తాకట్టు పెట్టిన సెక్యూరిటీల విక్రయానికి సంబంధించిన సమాచారం మరియు బహిరంగ ప్రకటన

దిగువ పేర్కొన్న హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ ("ద బ్యాంక్") యొక్క రుణగ్రహీతలకు తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వద్ద తనఖాపెట్టి రుణ స్వభావం/సెక్యూరిటీలపై ఓవర్‌డ్రాఫ్ట్‌ల రూపంలో రుణ సౌకర్యం పొందిన సెక్యూరిటీలకు సంబంధించి దిగువ విధంగా చూపబడినవి.
లోన్ అగ్రీమెంట్ ప్రకారం బకాయి ఉన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో రుణగ్రహీత విఫలమైన కారణంగా, దిగువ పేర్కొన్న రుణ ఖాతా నెంబర్లు డిలింక్వెంట్ స్టేటస్‌గా మారాయి. దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు బ్యాంక్ నుంచి అనేక నోటీసులు పంపడం జరిగింది, చివరిగా దిగువ చూపబడిన తేదీల్లో సేల్ నోటీసు పంపబడింది. దిగువ పేర్కొన్న రుణ ఖాతాలకు సంబంధించి బకాయి ఉన్న మొత్తాన్ని 7 రోజుల్లోపు తిరిగి చెల్లించాలి, ఒకవేళ నిర్దిష్ట గడువులోపు బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించకపోయినట్లయితే బ్యాంక్ వారు ఇకపై ఎలాంటి నోటీసు జారీ చేయకుండా తనఖాపెట్టిన సెక్యూరిటీలను విక్రయించనున్నారు. ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్‌కు బకాయి ఉన్న మొత్తాలను తిరిగి చెల్లించడంలో రుణగ్రహీతలు పట్టించుకోలేదు మరియు విఫలమయ్యారు కాబట్టి లోన్ అగ్రీమెంట్ ప్రకారం రుణగ్రహీత బ్యాంక్ వద్ద తనఖాపెట్టిన సెక్యూరిటీలను తమకు ఉన్న హక్కులను సద్వినియోగం చేసుకొని **23, నవంబర్, 2023** లోపు బకాయిలను రాబట్టుకునే క్రమంలో విక్రయించనున్నారు/డిస్పోజ్ చేయనున్నారు. రుణగ్రహీతలకు తెలియజేయునది ఏమనగా ఏ క్షణంలోనైనా బ్యాంక్ వారు తనఖాపెట్టిన సెక్యూరిటీల విలువ స్టాక్ మార్కెట్ అనుగుణంగా తగ్గినట్లయితే ఒక (1) రోజు లోపు సదరు సెక్యూరిటీలను ఎలాంటి నోటీసు ఇవ్వకుండా విక్రయించే అధికారం బ్యాంక్ వారికి ఉంటుందని తెలియజేయునైది. తనఖాపెట్టిన సెక్యూరిటీలను విక్రయించిన తర్వాత కూడా బ్యాంక్‌కు రావాల్సిన బకాయి మొత్తం సరిపోకపోయినట్లయితే మిగతా మొత్తాన్ని రుణగ్రహీత/లు బ్యాంక్‌కు చెల్లించాల్సి ఉంటుంది.

క్ర సం.	లోన్ అకౌంట్ నెంబర్	రుణగ్రహీత పేరు	12, నవంబర్, 2023 నాటికి బకాయి ఉన్న మొత్తం	సేల్ నోటీసు తేదీ
1	XXXX8030	కెపి రాఘవేంద్రన్	1,161.14	15, నవంబర్, 2023
2	XXXX9641	ఎర్రి మల్లికార్జున్	1,53,620.00	15, నవంబర్, 2023
3	XXXX2578	వై రితేష్ సింగ్ చౌహాన్	59,995.26	15, నవంబర్, 2023
4	XXXX5586	ఉప్పారి శేఖర్	1,96,427.94	15, నవంబర్, 2023

తేది:16-11-2023 సం/-
ప్రదేశం: తెలంగాణ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్

ఇవి ఛార్జింగ్‌లోకి సర్వోటెక్ పవర్

హైదరాబాద్ : సర్వోటెక్ పవర్ సిస్టమ్స్ కొత్తగా ఇవి ఛార్జింగ్ వ్యాపారంలోకి ప్రవేశించినట్టు ప్రకటించింది. తమ సబ్సిడరీ సంస్థ సర్వోటెక్ ఇవి ఇన్‌ఫ్రా విద్యుత్ వాహనాల చార్జ్ పాయింట్ ఆపరేటర్ (సీపీఓ) వ్యాపారాన్ని నిర్వహించనుందని వెల్లడించింది. వచ్చే కొన్నేళ్లలో దేశ వ్యాప్తంగా 5,000 చార్జింగ్ స్టేషన్లను నెలకొల్పాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొంది. సర్వోటెక్ పలు చమురు మార్కెటింగ్ కంపెనీలకు ఇవి ఛార్జర్స్‌ను అందిస్తుంది. వచ్చే కొన్నేళ్లలో ఇవి చార్జింగ్ స్టేషన్లకు డిమాండ్ పెరగనున్న నేపథ్యంలో సొంతగా ఈ వ్యాపారంలోకి దిగినట్లయ్యింది.

సంకీర్ణాలతో అభివృద్ధి కుంటుపడే అవకాశం

ముస్లింల జోలికెళ్లే గుండాలపై బుల్డోజర్లు దింపుతాం : జి కిషన్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్
దేశంలో సంకీర్ణ ప్రభుత్వాలతో అభివృద్ధి కుంటుపడే అవకాశముంటుందని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి అన్నారు. పాతబస్తీలో కొందరు ముస్లింల స్థలాలను లాక్కుంటున్నారనీ, తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పేద ముస్లింల జోలికెళ్లే గుండాలపై బుల్డోజర్లు దింపుతామని హెచ్చరించారు. బుధవారం హైదరాబాద్‌లోని హోటల్ కత్రియాలో మీడియాతో ఆయన మాట్లాడారు. తమ పార్టీ 111, జనసేన 8 స్థానాల్లో పోటీ చేస్తున్నదని తెలిపారు. తమ పార్టీ నుంచి రెబల్‌గా నామినేషన్లు వేసిన వారు దాదాపు ఉపసంహరించుకున్నారని చెప్పారు. కొందరు దొంగ కంపెనీల పేరిట సర్వేలు చేస్తున్నారనీ, ఇంట్లో కూర్చోని ప్రకటిస్తున్నారని విమర్శించారు. బీజేపీ నుంచ